# అస్తిత్వ భారతం

''సాహిత్య సన్మానసభకు ముఖ్య అతిథిగా ప్రఖ్యాత రచయిత్రి మానసాదేవిని, ఆహ్వానించి, సన్మానించాలని నిర్ణయించుకున్నారు సాహితీ సంఘం వారు.

''నేటిమేటి రచయిత్రిగా, సూపర్ రైటర్‌గా ఎన్నికైన మానసాదేవి, సాహితీ సంఘం అధ్యక్షులైన రామారావు గార్కి ఫామిలీ ఫ్రెండ్ కూడా. అందుకే ఆయన సలహా మేరకు ఆమెని ఆహ్వానించి, సన్మానించాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు అన్నీ చేశారు ఆ సంఘాలవారు.

''మధ్య తరగతి మానవుడి జీవితాన్ని కళ్ళకు కట్టినట్లుగా వర్ణించి.. ఆర్థికంగా, మానసికంగా వారు పడే బాధలు, తామే పడుతున్నట్లు భావన పాఠకుల్లో కలిగించే ఏకైక రైటర్‌గా పేరు పొందిన మానసా దేవిని కళ్ళారా చూడాలని... ఆమె అభిమానులంతా ఎదురు చూస్తున్నారు. వారి కళ్ళల్లో ఆ సంవత్సరపు సూపర్ రైటర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మానసాదేవి ఒక అపురూపమైన వ్యక్తిగా.. పేదల కష్టాలు తన కష్టాలుగా భావించే దయామయిగా ఊహించుకున్న భావం... స్పష్టంగా కనపడుతోంది.

అమర్చిన సీట్లు సరిపోక పోగా... అసంఖ్యాక జనంతో... విశాలమైన ఆ హాలు నిండిపోయింది.

అందరి అభిమానాన్ని చూరగొన్న ఆమె నిజంగా ఎంత అదృష్టవంతురాలు. అందరి మనసులో అదే భావన.

అందరి కళ్ళూ ఆ హాలు ముఖద్వారం వైపే.

ఉన్నట్లుండి ప్రజల్లో కలకలం బయలు దేరింది. మనసాదేవి వచ్చేసింది... వచ్చేసింది.

కాలేజీ స్టూడెంట్స్ రెడీగా ఉన్నారు ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు. కొందరు కెమేరాలు సర్దుకున్నారు.

కారు దిగి ఠీవిగా ముందుకు నడిచింది మానసాదేవి.

అడ్డుగా నిల్చున్న అభిమానుల్ని సుతారంగా పక్కకి తొలగిస్తూ... చిరునవ్వుతో అందర్ని పరికించి చూసింది.

ఆమె కళ్ళల్లో ఎనలేని గర్వం.

''వేదిక మీదికెక్కి తన ఆసనంలో కూర్చుందామె.

నలభై అయిదు సంవత్సరాల ఆమె వయసును ఆమె వేసుకున్న మేకప్ దాచలేకపోతోంది.

మెడలో రెండు పేటల బంగారు గొలుసు, నల్లపూసల దండ, చెవులకి రవ్వల దుద్దులూ... ఎడం చేతికి ఓ పది బంగారు గాజులూ... ముత్యపు ఉంగరం, సుమారు అయిదు వేల ఖరీదు చేసే జరీ ముద్దలాంటి పట్టుచీర.., ఎటు చూసినా... ఆమె ఐశ్వర్యం... దర్పం చెప్పకనే చెపుతున్నాయి. ఆమె వేషధారణ ఆమెని చూసిన ఆమె అభిమానులు నిజంగా అబ్బురపడిపోయారు. ఆ గర్భ శ్రీమంతురాలైన ఆమె... నిరుపేద కుటుంబంలోకి ఆర్థిక ఇబ్బందులూ.. మధ్య తరగతి మానవుడు అనుభవించే గర్భ దారిద్ర్యం... అలా కళ్ళకు కట్టినట్లు ఎలా రాయగలుగుతోంది? అసలు ఆకలి అంటే ఆమెకి తెలుస్తుందా? గడప లోంచి కారులో తప్ప కాలు పెట్టని ఆమె మండు టెండలో... కాళ్ళు బొబ్బలెక్కుతున్న... ఆ పూటకి గుక్కెడ గంజికోసం పసిబిడ్డను చంకలేసుకుని... దీనంగా అడుక్కునే అభాగ్యురాలి బాధను అక్షర రూపంలో పెట్టి... కళ్ళనీళ్ళు తెప్పించే ఆ శైలి ఆమె కెక్కడిది?

''కనుసన్నలలో మెలిగే భర్త... అమ్మ మాట మీరని ఇద్దరు కొడుకులు... అష్ట ఐశ్వర్యాలు ఆమె సొంతం.''

అయినా... ఆమె అనాథ జీవితాలు కళ్ళకు కట్టినట్లుగా... చిత్రించి... అందర హృదయాల్లో ఆదర్శ రచయిత్రిగా నిలిచిపోయింది.

వాస్తవాన్ని కళ్ళకి కట్టినట్లుగా వ్రాయటంలో ఆమెకి ఆమే సాటి. అలాంటి సూపర్ రైటర్‌కి సన్మానం చేయటం తమ అదృష్టంగా భావించారు ఆ సంఘం వారు.

పైగా వారు పిలిచినదే తడవుగా అడ్డు చెప్పకుండా... వేరే కార్యక్రమాన్ని పక్కకు పెట్టి... తమ విలువైన కాలాన్ని తమ కోసం వెచ్చించే ఆమె ఉదార స్వభావానికి ముగ్ధులైపోయారు.

ముఖ్య అతిథి అయిన ఆమెని పట్టువస్త్రాలతో సత్కరించి,, తమ రచనల గురించి కొంచెం వారి అభిమానులకి తెలియ పర్చటమే కాకుండా... వారి ప్రశ్నలకి కూడా సమాధానం చెప్పమని కోరారు.

ఆ కోరిక, ఆమెని కొంచెం ఇబ్బంది పెట్టినట్లుంది. ఉన్నట్లుండి ఆమె ముఖం పాలిపోయింది. కానీ వెంటనే కోలుకుంది. నెమ్మదిగా కుర్చీలోంచి లేచి నుల్చుంది.

స్టూడెంట్స్ ఆసక్తికరంగా ముందుకు వంగారు.

''మౌత్ షేప్ ఆమె హైట్‌కి తగినట్లుగా ఎడ్జస్టు చేసి... ఉష్... మని ఒక్కసారి ఊదాడు ఎలక్ట్రీషియన్ సరిగా ఉందో... లేదో అని.''

''సోదరసోదరీ మణులారా! మీ అందరికీ నా కృతజ్ఞతాభివందనాలు. నాకు ఈ సభలూ, సమావేశాలు అంటే అంతగా ఇష్టం లేదు... అయినా నా మీద అభిమానంతో, నన్ను సన్మానించాలని ఆశించిన ఈ సాహిత్య అకాడమీ వారు ఆహ్వానించిన ఆహ్వానాన్ని కాదనలేక నా అభిమాన పాఠకు


## తాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ్

లెందరో నన్ను చూడాలని ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తారని వచ్చాను. నాకు ఇలా స్టేజీ మీద మాట్లాడాలంటే కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. నాకు ఈ సన్మానాలకంటే మీ ఆదరాభిమానాలే ముఖ్యం.''

"వయోభేధం లేకుండా... అందరూ ఈ సభకి రావటం నాకు చాలా ఆనందంగా వుంది. ఈ సన్మాన కారణంగా మిమ్మల్నందర్ని చూడటానికి అవకాశం ఇచ్చిన ఈ సాహితీ సంఘాధ్యక్షులు శ్రీ రామారావు గార్కి నా కృతజ్ఞతాభివందనాలు, ఇప్పటికే చాలా మాట్లాడి మిమ్మల్ని విసిగించినట్లున్నాను. క్షమించండి... సభికులందరికీ ... ఒక్కసారి నమస్కరించి కూర్చుంది మానసాదేవి.''

చప్పట్లు మారు మ్రోగాయి.

ఒకే ఒక వ్యక్తి మాత్రం మౌనంగా



చూస్తూండిపోయాడు. అసలు తనరచనల గురించి ఆమె ఒక్క మాట కూడా మాట్లాడలేదే... ఈ పాఠకులెంత పిచ్చివాళ్ళు.

అధ్యక్షులు లేచారు.

"ఇప్పుడు శ్రీమతి మానసాదేవి గారు మీ ప్రశ్నలకి సమాధానాలిస్తారు. ప్రయోజనాత్మకమైన ప్రశ్నలు వేసి... మీ సమస్యలు తీర్చుకోండి... ఆమె విలువైన కాలాన్ని వృధా చేయవద్దని మనవి.''

సభలో కలకలం చెలరేగింది.

ఉమెన్స్ కాలేజీ స్టూడెంట్స్‌తో పాటు, ఇతర కాలేజీ స్టూడెంట్స్ కూడా ముందు కొచ్చారు.

అంత హడావిడిలోనూ దూరంగా కూర్చుని అంతా గమనిస్తున్న ఆ వ్యక్తి మాత్రం నిశ్శబ్దంగా, నిర్లిప్తంగా ఉండిపోయాడు.

గ్రూపుల వారీగా స్టూడెంట్స్ అప్పటికప్పుడే విడిపోయారు.

వారి కల్చర్‌కీ, యూనిట్‌కి ఆ వ్యక్తికి ఎంతో ముచ్చటేసింది.

మొదటి గ్రూపు ప్రశ్నలు మొదలయ్యాయి.

మానసాదేవికి చాలా కంగారుగా ఉంది. ఎప్పుడూ తన వెంట ఉండే తన ఫామిలీ ఫ్రెండ్ అయిన రంగారావు గారు అనివార్య కారణాల వల్ల ఆ రోజు తనతో రాలేదు... ఆయన వస్తే తనకి కొండంత బలం. నిరు చెమటలు తుడుచుకుంటూ... వారి ప్రశ్నలకి సమాధానమిస్తోంది.

"మీ అసలు పేరు... కలం పేరూ రెండు ఒకటేనా?''

"అవును.''

"మీరు ఎన్నాళ్ళనుంచీ... అదే ఎన్నేళ్ళనుంచీ... రచనా వ్యాసంగంలో ఉన్నారు?''

"సుమారు పన్నెండేళ్ళ నుంచీ..."

"అంత క్రితం ఏం చేసేవారు? ఏదైనా ఉద్యోగం..."

"అబ్బే! ఉద్యోగం చేయాల్సిన అవసరం నాకులేదు... పైగా ఇంజనీరు గార్కి... అదే మావార్కి కూడా ఇష్టం లేదు."

"ఇప్పుడొచ్చే రచనలన్నీ ఇంచుమించు కమర్షియల్‌గా ఉంటున్నాయి కదా. మరి మీరు వ్రాసేది సమాజ సేవకా?... కమర్షియలైజ్డ్‌గానా?"

మానసాదేవికి ఈ ప్రశ్నకి చాలా కోపం వచ్చింది. ముఖం ఎర్రగా అయిపోయింది.

పరిస్థితి అధ్యక్షుల వారికి అర్థం అయిపోయింది.

అటు స్టూడెంట్స్... ఇటు ప్రఖ్యాత రచయిత్రి... అందునా తమచే ఆహ్వానించబడ్డ వ్యక్తి... ముందు నుయ్యి, వెనుక గొయ్యి... అన్నట్లుంది ఆయన పరిస్థితి.

ఆయన ముఖం వంక సూటిగా చూసింది మానసాదేవి. నన్నిలా అవమానపరచటానికా... అన్నట్లున్న ఆమె చూపులోని అర్థం ఆయనకి మాత్రం తెలుసు. అందుకే ముఖం పక్కకి తిప్పుకున్నారు.

ఇక తను తొందరపడకూడదని కొంచెం తనను తాను సర్దుకుందామె ఆయన స్థితి చూసి.

తన ప్రశ్నకి ఆమె ఎంత హాట్ అయిందో ఆ స్టూడెంట్‌కర్థం అయింది. వెంటనే మాట మార్చింది.

"మీరు వ్రాసే ప్రతి నవలా మంచి సస్పెన్స్‌గా ఉంటుంది... ముగింపు ఊహకందనీ విధంగా రాయటంలో మీకు మీరే సాటి..."

ఈ మాటకే మానసాదేవి ముఖం ప్రసన్నంగా మారిపోయింది.

"అంతేకాదు... సామాజిక స్పృహ కలిగించే మీ రచనలు చదువుతూంటే అసలు మీరే ఆ పాత్రలో జీవించారేమో... అనిపిస్తుంది. నాకు సినిమాల్లో ఆ యాక్టర్ ఆ పాత్రలో జీవించాడు అనుకోవటం తెలుసుగానీ... ఇలా... రచనల్లో కూడా జీవించగలిగిన ఏకైక రచయిత్రి మీరే..."

చిరునవ్వు నవ్వింది మానసాదేవి... ఆ నవ్వు వెనక అంతులేని గర్వం...

"అగర్భ శ్రీమంతురాలైన మీరు మీ రచనల్లో... ఒక అనాథ భిక్షుకురాలిని గాను... ఒక మధ్య తరగతి మానవుడి కష్టాలు గానీ... బడుగు వర్గాల బాధలను గానీ ఎలా వర్ణించగలుగుతున్నారు?"

అందరూ ఆ ప్రశ్నకి వచ్చే జవాబు కోసం ఆసక్తికరంగా ముందుకు వంగారు.

ముఖ్యంగా దూరంగా కూర్చున్న ఆ వ్యక్తి.

ఈ ప్రశ్నకి జవాబు ఆమె దగ్గర లేదు... అయినా ఏదో చెప్పాలి.

"చూడండి! రచయిత ఆలోచనలన్నీ ఒకవైపు ఒకేపద్ధతిలో ఉండవు... ఒక రకంగా చెప్పాలంటే రచయిత మనసు రెక్కలు విప్పుకుని వినీలాకాశంలో విహరించే విహంగం లాంటిది... ఎందుకంటే ఆ విహంగం సర్వం చూడగలదు."

"మీరడిగిన ప్రశ్నలు చాలా కష్టతరమైనవి.. ఎందుకంటే మీరన్నట్లుగా దారిద్ర్య బాధగానీ... ఏ ఇతర ఈతి బాధలుగానీ... నాకు లేవు... కానీ సామాజిక స్పృహ ఉంది చూడండి... అదే... అదే నా రచనలకు నాంది.

"సామాజిక స్పృహ అంటే..." ఒక విద్యార్థి అడిగాడు.

కొంచెం తడబడింది మానసాదేవి.

"అదే... మనం మన చుట్టూ ఉన్న పరిసరాలు... వాటి ప్రభావం... ఉదాహరణకు... నన్నే తీసుకోండి... నా చుట్టూ ఉన్న సమాజం... దాని ప్రభావం..." ఆమె మాట పూర్తికానీ కాదు ఓ విద్యార్థి. మీ చుట్టూ ఉండే వారంతా మీ స్టేటస్‌కి సరిపడే వారే గానీ మధ్య తరగతి వారు కాదు కదా...

"అవునవును... అదీ.... నిజమే... పచ్చివెలక్కాయ గొంతు కడ్డంపడ్డట్టయింది. ఏం మాట్లాడాలో ఆమెకి అర్థం కాలేదు.

"పాపం! ఆమెని ఎందుకలా ఇబ్బంది పెడతారు? సామాజిక స్పృహ అంటే ఆమెకెలా తెలుస్తుంది చెప్పండి? ఒక విద్యార్థి సానుభూతిగా అన్నాడు అతని మాటల్లోని వ్యంగ్యం ఆమెకి అర్థం అయ్యింది.

రెండో గ్రూపు ముందు కొచ్చింది.

"మీరు ఇలా రచనలు చేయటం మీ వారికిష్టమేనా? దానికి ఆయన ప్రోత్సాహం ఉందా? లేక గిల్టీగా ఫీలవుతారా?"

"బలేవారే! అసలు ఇంజనీరు గారి... అదే... మా వారి ప్రోత్సాహం తోనే నేనీ రచనలు చేస్తున్నాను."

"ఓహో! మీ వారు ఇంజనీరా?"

అప్పుడు తెలిసింది మానసాదేవికి తన తప్పు ఏమిటో.

"అవును..."

"ఆయన మీతో రాలేదేం?" కాజువల్‌గా అడిగిన ఆ ప్రశ్న ఆమెలో కలవరాన్ని లేపింది.

"ఆయనకి క్షణం కూడా తీరికుండదు..."

"మీకెంత మంది పిల్లలు?"

"ఇద్దరు మగ పిల్లలు... పెద్దబ్బాయి ఐ.ఏ.ఎస్. రెండో అబ్బాయి ఐ.పి.యస్." గర్వంగా చెప్పిందామె.

"అవునండీ! మానసాదేవి గారూ! వరకట్నం గురించి మీ అభిప్రాయం ఏమిటి? మీ అబ్బాయికి కట్నం తీసుకుంటారా?"

ఉలిక్కి పడిందామె.

తన పెద్ద కొడుక్కి పెళ్ళి అయిందనీ... లక్ష కట్నంతో కోడలు అడుగు పెట్టిందనీ... వాళ్ళకి తెలియనట్లుంది..

"బలే దానివే! ఆమె నవలలు అన్నీ చదివాక కూడా నీకలాంటి ఆలోచన వచ్చినందుకు సిగ్గుపడాలి... వరకట్న బాధితుల గురించి ఆమె మొన్ననేగా రేడియోలో మాట్లాడారు... అలాంటి చచ్చు ప్రశ్నలు వెయ్యకు!" మందలించిందో అమ్మాయి.

"సారీ! మేడమ్" నొచ్చుకుందా అమ్మాయి.

"ఇట్స్ ఆల్ రైట్! చాలా టైమయింది. ఇక వెళ్తామా..." కుర్చీలోంచి లేచిందామె.

"అయ్యొయ్యో! అందరికీ మీ ఆటోగ్రాఫ్ ఇవ్వాల్సిందే!"

పుస్తకాలు ముందుకు చాపారు అందరూ.

ఇక తప్పదురా... దేవుడా! అనుకుంటూ అందరికీ సైన్ చేసి ఇచ్చింది. అందరూ ఉత్సాహంగా చప్పట్లు కొట్టారు ఒక వ్యక్తి తప్ప.

అందరికీ ధన్యవాదాలు చెప్పి... ముందుకు నడిచింది మానసాదేవి.

ఆమె కంటే ముందుగా లేచి బయటకు వెళ్ళి

## లవ్ లేదట!



చిత్ర పరిశ్రమలో ప్రేమ అనేది అస్సలు లేదు. బహుశా అందరూ హడావిడిగా, ఆదరాబాదరాగా ఏవేవో పనుల్లో మునిగిపోవడం దీనికి కారణం కావచ్చు. ఇంక లవ్‌కి రొమాన్స్‌కి ఖాళీ ఏది? ఇక్కడ వున్నదంతా శారీరక అవసరాలు, వాంఛలు తీర్చుకోవడమే. ఇది ఏమాత్రం ప్రేమకాదు. ఇదంతా కామం. దీన్నే మన సినిమాలు కూడా ప్రేమగా చూపిస్తున్నాయ్ — అంతే! కరిష్మాకపూర్.

పోయాడా వ్యక్తి.

అందరూ ఆమెని కారుదాకా సాగనంపారు. ఆమె గురించీ... ఆమె రచనల గురించీ అందరూ మాట్లాడుకునే మాటలు ఆమెకి వినిపిస్తూనే వున్నాయి.

డ్రైవర్ కారు డోర్ తీసి నిల్చున్నాడు వినయంగా.

విసురుగా వెనక సీట్లో చతికిల బడిందామె.

కారు వెళ్ళిపోయింది.

భారంగా నిట్టూర్చి... గండం గడిచిందిరా ...దేముడా అనుకుని వెనక్కి తిరిగారు అధ్యక్షులవారు. ఆమె రచనా వ్యాసంగం గురించి తెలిసిన ఏకైక వ్యక్తి ఆయన. ఎందుకంటే ఏభయివేల రూపాయల చెక్ చందా రూపంగా ఇచ్చి... తనకు సన్మానసభ ఏర్పాటు చేయించుకుంది కనుక.

అందుకే తప్పనిసరిగా సన్మానసభ ఏర్పాటు చేసి... ఆమెని పిలిచినందుకూ.

●● ●●●● ●●

కారు మానసాదేవి బంగళా ముందు ఆగింది. నెమ్మదిగా డోర్ తీసి పక్కకు నిల్చున్నాడు డ్రైవర్.

'మానసాదేవి దిగింది కార్లోంచి... విస విసా నడిచి వెళ్ళిపోయిందామె. అమ్మగారూ!...డ్రైవర్ పిలుపుకి ఆమె వెనక్కి తిరిగి చూసింది.

"కొంచెం డబ్బు అవసరం అయ్యింది... మా అమ్మ హాస్పిటల్లో వుంది... మొన్నటి నవలకి బాలన్స్ ఇప్పిస్తారా?"

"ఏ నవల? మొన్ననేగా వెయ్యి రూపాయ లిచ్చాను..."

"అదే! 'చీకటి బ్రతుకులు' అన్న నవల.. అవార్డు ఇచ్చారే... అతని మాట పూర్తి కాలేదు.

మండిపడింది అతని మీద మానసాదేవి.

"ఇచ్చార్లే! బోడి అవార్డు! చూడూ! ఇక నుంచీ అలాంటి చెత్త రాయకు... ఈ రోజు వచ్చాను సమాధానాలు చెప్పలేక... నా స్టేటస్ చూస్తున్నావుగా ఇంజనీరుగారి ఫ్రెండ్స్ని...మా వియ్యాల వార్ని...అందర్నీ చూస్తున్నావుగా... అలా... అలాంటి గొప్పవారి జీవితాల గురించి రాయి... ఆకలి మంటలు అరుపులూ... కేకలూ... వెధవ బ్రతుకులని... వెధవ బ్రతుకులు... విసవిసా వెళ్ళిపోయిందామె.

అందమైన ఆమెకి ఘోస్ట్ రైటర్‌గా గతిలేక మారిన అతనికి ఆమె నిజంగానే 'ఘోస్ట్'లా కనిపించింది.

అలాగే కొయ్యబారిపోయాడు.

# అయోమయం-మయోఅయం

## విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు

"చేతవెన్నముద్ద చెంగల్వ పూదండ
బంగారు మొలతాడు పట్టుదట్టి
సందెటలాయతులను సరిమువ్వ గజ్జెలు
చిన్ని కృష్ణ నిన్ను చేరి కొలుతు"

స్వర్గంలో విశ్వనాథ్ విష్ణుశర్మ నరక యాతన అనుభవిస్తున్నాడు. లోక కల్యాణకారి, కలహాభోజనుడు ఇంద్రుడికి తన భూలోక సంచారానంతరం ఒక రిపోర్టు సబ్‌మిట్ చేశాడు. ఆ రిపోర్టులో నారదుడు వాడిన అనేక శబ్దాల అర్థాలు తెలియక తికమక— మకతిక పడుతూ నారదుడి వంక ప్రశ్నార్థకంగా చూశాడు— "ఏమిటీ గోల" అన్నట్టు.

నారదుడేం తక్కువ తిన్నాడా— తను నేర్చిన "యస్,నో, ఆల్‌రైట్" పాండిత్యంతో ఆ పదాలన్నీ ఇంగ్లీషు పదాలని— వాటిని యథాతథంగా సేకరించుకొచ్చానని చెప్పాడు. అసలు ప్రశ్న— ఆ రిపోర్టు అర్థం కావాలంటే ఇంగ్లీషు వచ్చినవాడు కావాలి. అయితే అలాంటి పెద్దమనిషి ఒక్కడూ కనబడలేదు. అందువల్ల ఇంగ్లీషు నేర్చుకునేందుకు స్వర్గం నుండి ఒకర్ని భూలోకంలోకి పంప నిశ్చయించుకున్నారు. అయితే త్వరగా నేర్చుకురాగల వాడెవరని ఆలోచిస్తున్నప్పుడు, నారదుడు మెల్లగా విశ్వనాథ సత్యనారాయణగారి ముద్దుల కొడుకు విష్ణుశర్మ పేరు సజెస్టు చేశాడు.

ఇదివరకే "విష్ణుశర్మ—ఇంగ్లీషు చదువు" చదివి (పరీక్ష ఫేల్ అయ్యాడనుకోండి— అది వేరే విషయం) ఉండటం వల్ల ఆయనకు భూలోకం వెళ్ళక తప్పలేదు. విష్ణుశర్మను పంపటానికి నిశ్చయం అయింది. అంతే ఆయన నరకయాతన ప్రారంభం అయింది. అయితే ఇంగ్లీషు నేర్చుకోటానికి ఏ దేశం పంపాలని ఆలోచనలో పడ్డారు. ఇంద్రుడి సభా నిర్వాహక మండలి ముఖ్య సలహాదారు— సంస్కృత భాషా నిష్ణాత— జర్మన్ పండితుడు మాక్సుముల్లర్ మహాశయుడు తన అభిప్రాయాన్ని వెల్లడించాడు— విష్ణుశర్మని ఇండియా పంపమని. దానికాయన తన అబ్జర్వేషన్ నుండి ఒక అభిప్రాయాన్ని ఉదాహరించాడు.

"If I were to look over the whole World to find out the country mostly richly endowed with all the wealth, power and beauty that nature can bestow- in some parts a very pardise on earth- I should point to India..."

కాబట్టి ఈ స్వర్గం నుండి విష్ణుశర్మను భూతల స్వర్గమైన ఇండియాకు పంపండి అని ఆలోచనిచ్చాడు. మళ్ళీ మరో ప్రశ్న ఎదురైంది. ఇండియాలో ఏ స్టేటుకు పంపాలని. ఉత్తరాది రాష్ట్రాలలో ఇంగ్లీషుకు చుక్కెదురని— అందువల్ల వాళ్ళు ఇంగ్లీషుని కేర్ చెయ్యరని తెలిసింది. ఇహపోతే దక్షిణాదిన కూడా రెండు రాష్ట్రాల్లో ఇంగ్లీషుకంతగా ఆదరణ లేదు. అందువల్ల




యాతావాతా తేలిందేమిటంటే— రెండు రాష్ట్రాలు మిగిలాయి. అందులోనూ ఒక రాష్ట్రంలో ప్రాంతీయాభిమానం మెండుగా ఉండటం చేత సంస్కృతాంధ్రాలు తప్ప రాని విష్ణుశర్మని ఆంధ్ర రాష్ట్రానికి పంపే ఏర్పాట్లు చేశారు. తప్పనిసరిగా ప్రయాణానికి మూటాముల్లే సర్దుకోవాలని బైల్దేరాడు.

విఘ్నేశ్వరుడి పెళ్ళికి అన్నీ విఘ్నాలే అన్నట్లు— ఆంధ్రప్రదేశ్‌లో ఎవరి దగ్గర ఇంగ్లీషు నేర్చుకోవాలన్న ప్రశ్న తలెత్తింది. పాపం— గురజాడ వారికి తమ మానసపుత్రుడు గిరీశం గురించి తెలుసుకోవాలనుంది. అందువల్ల తమ బంధుత్వం తెలపకుండా గిరీశం ఎడ్రస్ ఇచ్చి అక్కడికి వెళ్ళమన్నాడు. నారదుడు అసలు